


# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం, 31 డిసెంబర్ 2023 8 పేజీలు


## దరఖాస్తుల స్వీకరణలో

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

★ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి ఎం.ప్రశాంతి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 30 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారెంటీల పథకాల కొరకు ప్రజలు అందించే దరఖాస్తుల స్వీకరణ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి ఎం. ప్రశాంతి అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం మోడి, ఆసిఫాబాద్ మండలం అడ, ఆసిఫాబాద్ గ్రామపంచాయతీలను కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులు చేసుకుంటున్న దరఖాస్తుల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజాపాలన 6 గ్యారంటీల ఫలాలను అందించేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వారీగా పూర్తి స్థాయి చర్యలు చేపట్టడం జరిగిందని, జనవరి 6, 2024 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 365 గ్రామపంచాయతీలు, 1 పురపాలక సంఘం ఉన్నాయని, దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 335 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ఈ ఓ వంశీకృష్ణ సంతోష్ కెరమేరి జెడ్ పి టి సి ద్రుపదబాయి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమంలో


### ధరఖాస్తుకు ఆధార్ కార్డు నకలు ప్రతి తప్పనిసరిగా జతచేయాలి

● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాల కొరకు దరఖాస్తుదారులు తమ దరఖాస్తుతో ఆధార్ కార్డుకు నకలు ప్రతి తప్పనిసరిగా జత చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేసుకునే సమయంలో రేషన్కార్డు నకలు ప్రతి జత చేయకున్నా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, సంబంధిత అధికారుల ద్వారా దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జనవరి 6, 2024 వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు

## ప్రజాపాలన ప్రత్యేక అధికారి ప్రశాంతి

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్30,సూర్య మేజర్ న్యూస్:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారులకు 5 గ్యారంటీల పథకాలు అందేలా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజాపాలన ప్రత్యేక అధికారి ప్రశాంతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హాజీపూర్ మండలంలోని వేంపల్లి, ముల్కల్ల గ్రామపంచాయతీలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రజల సంక్షేమాభివృద్ధి కొరకు ప్రభుత్వం




చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 6 గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారుల ద్వారా దరఖాస్తు ఫారాలు అందించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి వార్డు / గ్రామ సభ వద్దకు రావాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు కొరకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, జనవరి 6, 2024 వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులుస్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకుప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాటేగాం గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులకు అపూర్వస్పందన

**భైంసా,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనలోని 6 గ్యారంటీల దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా భైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో గ్రామ ప్రజలు భారీ ఎత్తున దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో గోపాల్ కిషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల సమర్పణలో ఎటువంటి తప్పులు జరగకుండా గ్రామ ప్రజలకు సహాయపడాలని అధికారులను సూచించారు.అంతేకాకుండా మాటేగాం గ్రామానికి చెందిన యువకులు ఆకాష్ పటేల్,విలాస్ పటేల్ అధికారులకు సహాయకంగా గ్రామస్తుల దరఖాస్తులలో సేవలందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి,ఇతర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చాట్ల గాయత్రి,గంగా ప్రసాద్,ప్రజా పాలన సిబ్బంది, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరూ ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలి




**జన్నారం,డిసెంబర్30, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ,కాంగ్రెస్ నాయకురాలు రేఖానాయక్ అన్నారు.శనివారం రోజున మండలంలోని పొనకల్,జన్నారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో తప్పక అమలు చేస్తుందని అర్హులైన వారికి 6 గ్యారంటీలు అందజేయడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేసిందని అన్నారు. ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారికి పలు సూచనలు చేశారు. అలాగే ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో అరుణా రాణి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం సర్పంచ్ గంగాధర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రియాజోద్దీన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, డైరెక్టర్లు మున్నా, రజాక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, నోముల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# దేగాం గ్రామంలో ఘనంగా అయోధ్య రామయ్య తలంబ్రాల శోభాయాత్ర

**భైంసా,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం గ్రామంలో శ్రీ రామ మందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని తలంబ్రాల శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళలు మంగళహారతులతో,గ్రామ పెద్దలు,యువకులు భజన సంకీర్తనలతో శోభయాత్రను వైభవంగా గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బిలి శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బాలాపూర్ లింగం,సున్నపు లక్ష్మణ్, ఉపాధ్యాయులు సట్ల పోతన్న,ఆర్ఎస్ఎస్ నాయకులు అనంత సాయి,మధుకర్,అప్మల్ల గోవర్ధన్ రెడ్డి,కె. శేఖర్,ఎస్.నవీన్,లక్కడి కృష్ణ మోహన్,పాతర్ల నరేష్, పోలకం సాయి,పి.సాయి,గడాల యోగేష్,పిర్తోల్ల హరీష్, గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.





# పార్టీలను పక్కకు పెట్టి అభివృద్ధికి సహకరించాలి

## ఎంఎల్ఏ హరీష్ బాబు

**బెజ్జూర్,డిసెంబర్30,సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన సదస్సులో ఎంఎల్ఏ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు.ముందుగా సదస్సుకు వస్తున్న ఎమ్మెల్యేను మండల నాయకులు కార్యకర్తలు భాజా భజంత్రీలతో ఎదుర్కొని ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎంఎల్ఏ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం శ్రీ రంగనాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ప్రజాపాలన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎన్నికల యజ్ఞం పూర్తయిందని,పార్టీలను పక్కకు పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీల అమలుకై ప్రజా పాలన ద్వారా ప్రజల వద్దకే అధికారులు వెళ్లి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని కావున అర్హులైన వారందరూ తప్పనిసరిగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. సిర్పూర్ మీదుగా నాలుగు లైన్ల జాతీయ రహదారి మంజూరైనట్లు తెలిపారు.అటవీ శాఖ అనుమతుల కారణంగా పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి కి సంబంధించిన 12 రోడ్ల నిర్మాణం నిలిచిపోయిందని,తాను అటవీశాఖ మంత్రిని కలిసి రోడ్ల విస్తరణ కాకుండా ఉన్న రోడ్లను బాగు చేయడానికి అనుమతి ఇవ్వాలని అలాగే బెజ్జూర్ నుండి సోమిని మధ్యలో గల రెండు ఒర్రెలపై వంతెనల నిర్మాణానికి కూడా అనుమతి కోరినట్లు తెలిపారు.తాను సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల సాధనకు కృషి చేస్తానని అన్నారు.మారుమూల ప్రాంతాల్లో మొబైల్ టవర్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రాంతాల్లో ఇప్పటికే టవర్ల నిర్మాణం ప్రారంభమైందని అన్నారు.అనంతరం కల్యాణలక్ష్మి లబ్దిదారులు 23 మందికి చెక్కులను అందించారు.వివిధ శాఖల అధికారులు,మండలంలోని నాయకులు,కార్యకర్తలు ఎంఎల్ఏ ను సన్మానించారు. సర్ప్ ఉద్యోగులు,ఆశ కార్యకర్తలు,అంగన్వాడీలు వారి సమస్యలపై వినతి పత్రాలను అందించారు.అనంతరం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఎంఎల్ఏ ను సన్మనించి వారి సమస్యలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ,ఎంపిపి డోకే రోజారమని,జెడ్పీటీసీ పంద్రం పుష్పలత,తహశీల్దార్ భుమేశ్వర్,ఎంపీడీఓ మాధవి,ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి వెంకటేష్,సర్పంచ్ అన్సర్ హుస్సేన్,ఎంపిటి పర్వీన్ సుల్తానా,బిజెపి మండలాధ్యక్షుడు ఉమ్మెర బాలకృష్ణ, పీఏసిఎస్ చైర్మన్ ఓం ప్రకాష్ బిజెపి నాయకులు,కార్యకర్తలు,కళ్యాణ లక్ష్మి లబ్దిదారులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఏ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

## మానవతా దృక్పథం చాటిన ఎమ్మెల్యే

**కడెం,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని కడం మండలం కన్నాపుర్‌కు చెందిన జీ. పెద్ద భీమయ్య గత కొంత కాలంగా బొన్ క్యాన్సర్‌తో బాధ పడుతున్నారు.లక్షలలో వైద్యం చేసుకోలేక పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ ను కలిసి వారి భాదను విన్నవించారు.చలించిపోయిన ఎమ్మెల్యే వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి సమస్య తీవ్రతను తెలియజేసి,ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,50,000 రూపాయలను వెంటనే మంజూరు చేయించి సంబంధిత పత్రాలను



బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల వైద్యానికి మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక స్థోమత కారణంగా ఎవరు దిగులుపడవద్దు వారికి మన ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అండగా వున్నారు అని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందాన్నారు.. ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచిన ఘనత మన ప్రభుత్వం కు దక్కుతుంది అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బోజ్జు పటేల్ అన్నారు.

## కుంటాల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కుంటాల,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పి హెచ్సి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండగా ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ఈ అంశంపై స్పందించిన ఆయన వైద్యం,విద్య,తదితర శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని సూచించారు.లేనట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇందులో ఎంపీపీ ఆప్కా గజ్జారాం, వైస్ ఎంపీపీ మౌనిక నవీన్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ,ఎమ్మార్వో అజీజ్ ఖాన్,ఎంపీఓ రహీమ్, పిఎసిఎస్ చైర్మన్ గజ్జారం,సర్పంచులు,ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



## భైంసా పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**భైంసా,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని నయాబాది,మదీనా కాలని ఏరియాలో భైంసా పట్టణ పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా సరైన వాహన ధ్రువపత్రాలు లేని 62 బైక్ లు,6 ఆటోలు,3 కార్లు,1 ట్రాక్టర్ మొత్తం 72 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.అనంతరం భైంసా పట్టణ సిఐ ఎల్.శ్రీను మాట్లాడుతూ భైంసా పట్టణ ప్రజలందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాయితి లను ఉపయోగించుకుని తమ వాహనాలపై ఉన్న జరిమానాలను చెల్లించుకుని క్లియర్ చేసుకోవాలని చెప్పారు.అలాగే గుర్తుతెలియని వ్యక్తుల నుండి వాహనాల కొనుగోలు చేయవద్దని అన్నారు.



## రాజీ మార్గమే రాజా మార్గం.బోథ్ సివిల్ కోర్టు జడ్జి,బి హుస్సేన్

**బోథ్,డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

రాజి మార్గమే రాజమార్గమని బోథ్ సివిల్ కోర్టు జూనియర్ జడ్జి బి.హుస్సేన్ అన్నారు.శనివారం బోథ్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాజీ మార్గమే రాజా మార్గమని ఇందులో ఇరువురు కక్షి దారులు గెలుస్తారని తెలిపారు, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్,న్యాయవాదులు రూపేందర్ సింగ్, ఆడెపు హరీష్, విక్రమ్ సింగ్,కుమ్మరి విజయ్, దమ్మాపాల్, జమీర్, బోథ్ సిఐ ఎస్ఐ లు పాల్గొన్నారు



## నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు

**నిర్మల్ ,డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో న్యూఇయర్ వేడుకలను ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం ప్రకటన విడుదల చేశారు.డిసెంబర్ 31న రాత్రి నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాలతో పాటు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు ఉంటాయని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. రాత్రి 10 గంటలలోపు హోటల్లు దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. నిబంధనకు ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.



## కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం



**కడెం,డిసెంబర్ 30.సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పెద్దూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది పెద్దూర్ గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు టీబీ, షుగర్,బీపీ తదితర వ్యాధులను నిర్ధారణ చేసి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## అభయహస్తం దరఖాస్తుల ప్రక్రియలో ప్రజలకు సహకరించాలి

**కుంటాల,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలం దౌనెల్లి గ్రామంలో జరుగుతున్న అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామారావు పటేల్ గారు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కోసం జరుగుతున్న దరఖాస్తులలోప్రజలకుఎలాంటిఅవకతవకలుజరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఇందులో ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,బిజెపినాయకులు,ఆయా శాఖల అధికారులు ఉన్నారు.




# గోదావరి ఎఫ్.పి.ఓ. రైస్ స్టోర్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్





**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

గోదావరి ఎఫ్.పి.ఓ. రైసిస్టోర్స్‌లో నాణ్యమైన జైశ్రీరామ వడ్లను రైతుల నుండి సేకరించి ఎక్కువ పాలిష్ లేకుండా ధాన్యాన్ని మిల్లింగ్ చేసి కల్తీ లేకుండా తక్కువ ధరకు బియ్యం అందించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన



గోదావరి ఎఫ్.పి.ఓ. రైస్ స్టోర్ను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సంఘాలతో భీమారం, జైపూర్ మండలాలలో గోదావరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన రైతుల నుండి నాణ్యమైన జైశ్రీరామ వడ్లను సేకరించడం జరిగిందని తెలిపారు. ఇట్టి ధాన్యాన్ని ఎక్కువ పాలిష్, కల్తీ లేకుండా గోదావరి రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యుల పర్యవేక్షణలో మిల్లింగ్ చేయడం జరిగిందని, క్వింటాల్కు 5 వేల 800 రూపాయల ధరతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా విక్రయ కేంద్రం విక్రయించేందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. విక్రయ కేంద్రం నుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడానికి అదనపు రవాణా చార్జీలతో సౌకర్యం కల్పించడం జరిగిందని, బియ్యం కావలసిన వారు 9652004886, 7337488828, 9121103856 నంబర్లలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విక్రయ కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


# సి.ఎం.ఆర్. ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మంచిర్యాల ,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

వరిధాన్యం సి.ఎం.ఆర్. ప్రక్రియను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ మర పట్టించిన ధాన్యాన్ని సి.ఎం.ఆర్. డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు.



జిల్లాల వారిగా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో పంపించాలని, సి.ఎం.ఆర్. ప్రక్రియలో రీసైక్లింగ్ బియ్యం రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2022-23కు గాను సి.సి.ఎస్. ప్రకారం 33 వేల 171 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయించగా 10 వేల 686 మెట్రిక్ టన్నుల బియ్యం సి.ఎం.ఆర్. డెలివరీ పూర్తి చేయగా 22 వేల 485 మెట్రిక్ టన్నుల బియ్యం చేయవలసి జరిగిందని, 29 వేల 225 మెట్రిక్ టన్నుల రా రైస్ కేటాయించగా 16 వేల 946 మెట్రిక్ టన్ను సి.ఎం.ఆర్. డెలివరీ పూర్తి చేయగా 12 వేల 279 మెట్రిక్ టన్నులు చేయవలసి ఉందని తెలిపారు. రబీ సీజన్లో 22 వేల 593 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయించగా 15 వేల 329 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్. డెలివరి పూర్తి చేయగా 7 వేల 264 మెట్రిక్ టన్నులు చేయవలసి ఉందని, 38 వేల 611 మెట్రిక్ టన్నుల రా రైస్ కేటాయించగా సి.ఎం. ఆర్. చేయవలసి ఉందని, మొత్తంగా ఖరీఫ్, రబీలు కలుపుకొని 29 వేల 749 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్, 50 వేల 890 మెట్రిక్ టన్నుల రా రైస్ సి.ఎం.ఆర్. చేయవలసి ఉందని తెలిపారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు మిల్లర్ల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి 5 గ్యారంటీల ఫలాలు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్




**మంచిర్యాల,డిసెంబర్30,సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి 5 గ్యారంటీల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలోని 2, 14 వార్డులలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల ఫలాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారాలు ఉచితంగా అందించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి వార్డు / గ్రామ సభ వద్దకు రావాలని, దరఖాస్తుదారులు కొరకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి


**శ్రీరాంపూర్, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల కుమారి గట్టు మహేందర్లు డిమాండ్ చేశారు. శనివారం వారు శ్రీరాంపూర్ ఏరియాలోని నర్సరీలో కార్మికులతో కలిసి మాట్లాడుతూ. సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్లో గుర్తింపు సంఘం ఎన్నికలు ఈనెల 27వ తారీఖున నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘంగా ఐ ఎన్ టి యు సి గెలవడం జరిగింది. ఈ గెలిచిన సంఘాలకు




కాంట్రాక్టు కార్మిక సంఘం( సిఐటియు) నుండి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. గెలిచిన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు కాంట్రాక్టు కార్మికుల బాగోగులను కూడా పట్టించుకోవాలని ఈ సందర్భంగా విన్నవించడం జరుగుతుంది. సింగరేణిలో గత సంవత్సరం సెప్టెంబర్ లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం 12 డిమాండ్లను ఒప్పుకొని అగ్రిమెంట్ చేయడం జరిగింది. అందులో ఇంకా అమలు చేయని అంశాలను ముఖ్యంగా బోనస్ 20 శాతానికి పెంచుతామని ఇప్పటివరకు దాని జోలి తీయడం లేదు. అలాగే కార్మికుల కుటుంబ సభ్యులందరికి వైద్య సదుపాయం కల్పిస్తామని దానిపైన ఇంకా ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. అంతేకాకుండా చేస్తున్న పని ఆధారంగా అన్ స్కిల్డ్ నుండి సెమీ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ నుండి స్కిల్డ్ వేతనాలు, పని ఆధారంగా ఇవ్వాల్సి ఉన్న వాటిని ఇవ్వకుండా తక్కువ వేతనాలతో కార్మికులతో పని చేయిస్తున్నారు. అంతేకాకుండా జేబీసీసీఐలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అగ్రిమెంట్ చేసిన సింగరేణిలో దానిని అమలు చేయడం లేదు. పండుగ సెలవులు, అర్జిత సెలవులు, ఇతర సౌకర్యాలు ఏమి కూడా సింగరేణిలో అమలు చేయడం లేదు. దీనితో కాంట్రాక్టు కార్మికులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. కావున తమరు స్పందించి కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన అగ్రిమెంట్ అంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయించి కాంట్రాక్టు కార్మికులకు భరోసాగా మేము ఉన్నామని, అండగా నిల్చుంటామని, వారి సమస్యలు పరిష్కరించే దిశగా మీరు ముందుండాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియుగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కట్ల కళావతి, స్వరూప, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులదే

## -రామకృష్ణాపూర్ ఎస్సై జి. రాజశేఖర్



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులదే అని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.రాజశేఖర్ అన్నారు, శనివారం రామకృష్ణాపూర్ సింగరేణి సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు వారి పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు, మనందరం ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతి విషయంలోనూ అప్రమత్తంతో ఉండడం వల్ల కొన్ని నేరాలను, దొంగతనాలను అదుపు చేసే అవకాశం ఉంటుందని తెలియజేశారు, ముఖ్యంగా యువతకు అవసరానికి మించి డబ్బులు ఇవ్వడం, అవసరం ఉన్నా లేకున్నా సెల్ ఫోన్ సమకూర్చడం మంచిది కాదు అని అన్నారు, ఎందుకంటే సెల్ ఫోన్ ద్వారా మంచి కంటే ఎక్కువగా చెడు వైపే యువత అడుగులు వేస్తున్నారు అని అన్నారు, ఇటీవలే వాహనాల వినియోగం కూడ ఎక్కువ కావడంతో ముఖ్యంగా యువత అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు, ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తక్కువ వేగంతో వెళ్లాలని, తప్పకుండా హెల్మెట్ ధరించాలని విధిగా మీరు మీ పిల్లలకు చెప్పాలి, మీరు కూడ పాటించాలి, అంతే కాకుండా సైబర్ నేరగాళ్లు ఆగడాలు కూడ ఎక్కువవుతున్నాయి ఏమీ తెలియని అమాయకులను చూసి బోల్తా కొట్టిస్తున్నారు మీకు బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాము మీ అకౌంట్ లాక్ అయ్యింది ఓటిపి చెప్పాలని ఎవరైనా ఫోన్ చేసినట్లయితే వెంటనే మా సైబర్ కాల్ సెంటర్ 1930 లేదా 100 కు డయల్ చేయండి, బ్యాంకు వారు ఎప్పుడు కూడ బ్యాంకు ఖాతాదారులకు ఇలా ఫోన్ చేసి ఓటిపి పిన్ నెంబర్ అడగరు అని తెలియజేశారు.

## అత్యవసర సమయంలో

# రక్తదానం చేసిన యువకులు

**భైంసా,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని సాక్షి మెటర్నిటీ ఆసుపత్రిలో దేవిక(29) అనే పేషెంట్ కు చికిత్స నిమిత్తం 2 యూనిట్ల బి పాజిటివ్ ఎర్ర రక్త కణాలు అవసరం అయ్యాయి. ఆస్పత్రి వర్గాలు బ్లడ్ డోనర్స్ గ్రూప్ కు సంప్రదించారు. విషయం తెలుసుకున్న సాక్షి రెస్టారెంట్ మేనేజర్ అనంతుల నిఖిల్ వెంటనే జీవన్ ధార రక్తనిధి కేంద్రానికి వచ్చి రెండు యూనిట్ల ఎర్ర రక్తకణాలను దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. అదేవిధంగా సూర్యవంశి నిఖిల్ అనే మరొక యువకుడు కూడా రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో రక్తదనం చేసిన యువకులను ఆసుపత్రి సిబ్బంది,రోగి బంధువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ దొడ్లోళ్ళ సురేష్,గోపాల్ సూత్రావే,గోపి,హరీష్ తదితరులు ఉన్నారు.



# వానాకాలం, యాసంగి 2022-23 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

## -రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఆదిలాబాద్ డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**




వానాకాలం, యాసంగి 2022-23 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ



రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం, యాసంగి పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వానాకాలం, యాసంగి 2022-23 కు సంబంధించి మిల్లర్లకు కేటాయించిన రోజు వారి లక్ష్యాలను డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ, మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు పూర్తి అయ్యేంత వరకు సంబంధిత మిల్లులలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన ఉంటూ, సమస్యల సాధనకు పోరాటం చేద్దాం

**-బోథ్ నియోజకవర్గంలో బిఆరెస్ పార్టీదే బలమైన బలగం**

**-కార్యకర్తల్లో ఉచ్చాహం నింపిన గౌరవ సభ్యులు.**

**-ప్రభుత్వ వైఫల్యాలను ఇప్పటికప్పుడు ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపు.**

**-ఇచ్చోడలో బిఆరెస్ పార్టీ కృతజ్ఞత సభ.**

**అదిలాబాద్ డిసెంబర్ 30 సూర్య మెజార్ న్యూస్**

ఇచ్చోడ మన నేస్తం,మండలకేంద్రంలోని షార్ప్ గార్డెన్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ బోథ్,నియోజకవర్గ స్థాయి కార్యకర్తల కృతజ్ఞత సమావేశంలో పలువురు ప్రముఖులు, ముఖ్య అతిథిలుగా అదిలాబాద్ జిల్లా బిఆరెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న, జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్,మాజీ ఎంపీ మాజీ మంత్రి గోడం నగేష్,బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్,పాల్గొని మాట్లాడారు.ముందుగా బోథ్ నియోజకవర్గ ప్రజలకు బిఆరెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు,తమ గెలుపు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞభి వందనాలు తెలిపారు.ఈ సందర్భంగా నేతలతో కలిసి రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ సుదీర్ఘంగా చర్చించారు.బోథ్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా సత్తా చూపించి పార్లమెంటు,స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరూపించాలని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైతే స్పందించాలన్న ఆయన ప్రజల గొంతుకగా నిలబడాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో నైతికంగా ఓడిపోలేదని, పదివేల కంటే తక్కువ మెజారిటీతో పది మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, మాత్రమే ఓడారని అన్నారు. ప్రజలకు తమపై ఉన్న విశ్వాసాన్ని ఓట్ల రూపంలో చూపించారని స్పష్టం చేశారు.కార్యకర్తలు నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇచ్చిన మాట ప్రకారం వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు అధైర్యపడకుండా ప్రజల కోసం నిరంతరం పని చేయాలని మాజీ మంత్రి జోగు రామన్న సూచించారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ బిఆరెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల,నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అభయ హస్తం దరఖాస్తులను విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆదిలాబాద్ డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

అభయ హస్తం దరఖాస్తులను విక్రయిస్తున్న వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. హెచ్చరించారు.శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సాయినగర్, కేఆర్కే కాలనీ, మావల మండలం బట్టిసావర్గంలోని వార్డు, గ్రామా సభలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా సభలలో అభయ హస్తం దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటిల అమలుకు షెడ్యూల్ ప్రకారం సభలను నిర్వహిస్తూ ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని మూడు జిరాక్స్ కేంద్రాలలో దరఖాస్తు ఫారాలను విక్రయించినందుకు సీజ్ చేయడంతో పాటు అపరాధ రుసుము విధించడం జరిగిందని తెలిపారు.అలాగే రేషన్ కార్డు కోసం ఎలాంటి ఫారాన్ని ప్రభుత్వం రూపొందించలేదని, సోషల్ మీడియా లో ప్రచారం అవుతున్న అపోహలను ప్రజలెవరూ నమ్మవద్దన్నారు.గ్రామ, వార్డు సభలలో ముందస్తుగానే అవసరమైనన్ని అభయ హస్తం దరఖాస్తు ఫారాలను ఉచితంగానే అందించడం జరుగుతుందని, ప్రజలెవరూ జిరాక్స్, మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు కొనుగోలు చేయవద్దని కోరారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన కౌంటర్ లను ఏర్పాటు చేయడంతో పాటు త్రాగునీరు, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు సునీతకుమారి, రాజలింగం,జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శైలజ, తహసీల్దార్ వేణుగోపాల్,అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఉపకారవేతనాల దరఖాస్తుల కోసం గడువు పొడిగింపు

**అదిలాబాద్ డిసెంబర్ 30 సూర్య మెజార్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 2023-24 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనముల మంజూరు నిమిత్తం ఈ-పాస్ ( E - Pasకి ) ఆన్ లైన్ (అంతర్జాలంలో) రిజిస్ట్రేషన్ తేదిని 31.12. 2023 నుండి 31.01.2024. వరకు పొదగించడం జరిగిందని,ఎస్.సి అభివృద్ధి శాఖా జిల్లా అధికారి బి.సునీత కుమారి.శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో అర్హత గల ఎస్.సి / ఎస్.టి / బిసి / మైనారిటీ, దివ్యాంగులు విద్యార్థి / విద్యార్థినులు 2023-24 విద్యా సం,, నకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములు మంజురి నిమిత్తం తేది : 31.01.2024 వరకు ఈ -(" E - Pas ")ఆన్ లైన్ (అంతర్జాలంలో) దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.మంజూరీ కోసం ఆన్లైన్ పత్రాలను,జిల్లా కార్యాలయములో అంధజేయాలని కోరారు.

# ప్రజా పాలన కార్యక్రమం ప్రజల్లో ఆందోళన

**బెల్లంపల్లి డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి వివిధ వార్డుల్లో 3 రోజుకు చేరిన ప్రజాపాలన కార్యక్రమం ప్రజల్లో ఆందోళన బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆరు గ్యారంటీల ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన గ్రామసభ ప్రత్యేక కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాదేవి అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఇదివరకే గ్రామ సభ ద్వారా అందించిన దరఖాస్తుల్లో బ్యాంకు అకౌంట్ అడగకపోవడం కొత్తగా ఇస్తున్నవారు బ్యాంకు అకౌంటు జత చేసి ఇవ్వడం చూసి అయోమయానికి ప్రజలు గురికావడం జరిగింది. ఈ విషయంలో బెల్లంపల్లి ఆర్డీవోకి సూర్య రిపోర్టర్ ఫోన్ ద్వారా సమాచారం తీసుకోవడం జరిగింది. ఆర్డీఓ తెలిపిన వివరాల ప్రకారం ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి దరఖాస్తుదారుని ఇంటికి వచ్చినప్పుడు బ్యాంక్ అకౌంటు తీసుకుంటామని ఇందులో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ అంగన్వాడి టీచర్ పద్మావతి ప్రభుత్వ అధికారులు బృందం, వివిధ పార్టీల నాయకులు, పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

## -హద్దులు మీరే ప్రవర్తించకూడదు -ఏసీపీ సదయ్య

**బెల్లంపల్లి డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**



డిసెంబర్ 31 సాయంత్రం నుండి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని పట్టణాల్లో, మండల కేంద్రాల్లో,గ్రామాల్లో పెట్రోలింగ్, డ్రంక్ డ్రైవ్‌లు ముమ్మరంగా నిర్వహిచండం జరుగుతుంది, ఈ వేడుకలను ప్రతి ఒక్కరు నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దే ఆనందంగా గడుపుకోవాలని బెల్లంపల్లి ఎసిపి సదయ్య పంతాటి తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్టనివారణ దృష్ట్యా పోలీసులు చేయు సూచనలు మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లల్లకు చేరుకోవాలి, రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడకండి, ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100 కి కాల్ చేసి చెప్పండి. మద్యం సేవించి వాహనాలు నడిప రాదు అలా నడిపే వ్యక్తుల గురించి డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుప రాదు. మైనర్ యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదు పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదు అది మీ ప్రాణాలకే ప్రమాదం. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం మరియు వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు.రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం వంటివి చేయరాదు. డీజే లు నిషేధించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించ కూడదు. రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు.ఒంటిగంట తరువాత, అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు,సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించాలన్నారు.

# ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి

## -డీఎస్పీ వెంకటరమణ

**వాంకిడి, డిసెంబర్30, సూర్య మేజర్ న్యూస్:**




బాధితుల ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని డీఎస్పీ వెంకటరమణ అన్నారు. శనివారం వాంకిడి పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్సై సాగర్ డిఎస్పీకి వివరించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఎవరి వర్టికల్ లో వారు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్, మహిళ ఎస్సై తేజస్విని, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కొనసాగుతున్న ప్రజా పాలన



**వాంకిడి, డిసెంబర్30, సూర్య మేజర్ న్యూస్:** మండలంలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం మండలంలోని లక్ష్మి పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో తహశీల్దార్ రహిమొద్దిన్ పాల్గొని మాట్లాడారు ఆరు గ్యారంటీల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో మిలింద్ కుమార్, సర్పంచ్, గ్రామ కార్యదర్శి తదితరులు ఉన్నారు

# ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం, చంద్రవెల్లి మరియు బుధాకాలన్, గ్రామ పంచాయతీలో ప్రజా పాలన గ్రామ సభలు గ్రామ సర్పంచుల అధ్యక్షతన జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమాలకి హాజరైన టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగతి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల కోసం గ్రామస్తులు అందరికీ వివరిస్తూ అర్హత కలిగిన గ్రామస్తులందరూ దరఖాస్తు చేసుకోవాలని, అందరు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అందరిని కోరడం జరిగింది, అదేవిధంగా ప్రజలందరికీ 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలను పంచాయతీ సెక్రెటరీ అందరికీ అందించాలని దరఖాస్తులు వ్రాయడానికి గ్రామంలో చదువుకున్న వారి సహాయం తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తు ఫారం ఉచితంగా అందిస్తున్నాం

**బెల్లంపల్లి డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ప్రజా పాలనా దరఖాస్తు ఫారం లు మున్సిపాలిటీ నుండి ఉచితంగానే అందించడం జరుగుతందని మున్సిపల్ కమీసనర్ భుజగం తెలిపారు. సంబంధిత వార్డు కౌంటర్ లలో ఉచితంగానే పంపిణి చేస్తారు కావున పట్టణ ప్రజలు ఎవ్వరు ఇంటర్నెట్ సెంటర్లకు కానీ జిరాక్స్ సెంటర్లకు కానీ దరఖాస్తు ఫారం కోసం వెళ్ళకండి. మీసేవ, ఇతర నెట్ సెంటర్, జిరాక్స్ సెంటర్ లలో ప్రజా పాలన దరఖాస్తులు అమ్మినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని కమీషనర్ తెలిపారు.

సూర్య



## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్. ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ ఎస్ఐ జి. రాజశేఖర్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుంది అని, ప్రజలందరూ తమ తమ ఇంటి వద్దనే ఉండి కుటుంబ స్వభ్యులతో ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని అన్నారు. ప్రభుత్వం వాహన చాలన్ ల విషయంలో ఇచ్చిన రాయితీలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 31 సాయంత్రం నుండి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని, మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లల్లకు చేరుకోవాలి, రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడకండి, ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100 కి కాల్ చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలా నడిపే వ్యక్తుల గురించి డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు నమోదు చేయడం అవుతుందని, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, అధిక వేగంతో నడపకూడదని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుప రాదు. మైనర్ యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి అని, తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదు అని అన్నారు. పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు నమోదు అవుతాయని. అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదు అది మీ ప్రాణాలకే ప్రమాదం. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయరాదు.రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం వంటివి చేయరాదు.డీజే లు నిషేధించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించ కూడదు . రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు.ఒంటిగంట తరువాత, అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు,సంపూర్ణమైన సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.

## శోభాయాత్రలో ఆకట్టుకున్న పాఠశాల విద్యార్థుల వేషధారణలు

**భైంసా,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

భైంసా మండలంలోని మహగాం గ్రామంలో శనివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అయోధ్యలో పూజిత అక్షింతల శోభాయాత్రలో భాగంగా గ్రామంలోని ఆచార్య పాఠశాల విద్యార్థులు ధరించిన శ్రీరామ, సీత, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ పవిత్ర శ్రీరాముని అక్షింతల శోభాయాత్రలో విద్యార్థులు భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ సర్పంచ్ అప్పల రాకేష్ శోభాయాత్రలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.అనంతరం గ్రామ పురవీధులలో శ్రీరాముని పూజిత అక్షింతలను విద్యార్థులు కోలాటాలతో, నృత్యాలతో, గ్రామ మహిళలు మంగళ హారతులతో, గ్రామ పెద్దలు భజన కార్యక్రమాలతో ఘనంగా కొనసాగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,రామభక్తులు,బిజెపి నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం

**కడెం, డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పెద్దూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది పెద్దూర్ గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు టీబీ, షుగర్,బీపీ తదితర వ్యాధులను నిర్ధారణ చేసి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ప్రజా ప్రతినిధులను శాసించే అధికారం వీడీసీకి లేదు...

**ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**




నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ పై అవిశ్వాసం పెట్టొద్దంటూ వీడిసి సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడంపై మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ పత్రికా ప్రకటన విడుదల చేసినారు. వీడీసీ అనేది ప్రభుత్వ సంస్థ కాదని, వీడీసీ అనేది అనాధికారమైనదని, ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఊర్లోకి రానివ్వం, ఊర్లో తిరగనివ్వం అని శాసించే అధికారం వీరికి లేదని అన్నారు. ప్రజా ప్రతినిధులను కించపరుస్తూ వీడీసీ సభ్యులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వీడీసీపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నామని అన్నారు. ఖానాపూర్ లో మెయిన్ రోడ్, త్రాగునీరు, డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ వంటి అనేక అంశాల్లో మేము ప్రజల పక్షాన ఉంటూ పోరాడినప్పుడు కనీసం స్పందించని నాయకులు, అవినీతి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం పెడితే అడ్డుకునే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సొంత ప్రయోజనాల కోసం చైర్మన్ వైస్ చైర్మన్ కు వత్తాసు పలుకుతున్న వీడిసి సభ్యులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

## హోమియోపతి మందులతో మెరుగైన ఆరోగ్యం

**మంచిర్యాల రూరల్, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**



హోమియోపతి మందులతో దీర్ఘ కాలిక వ్యాధులు నయమవుతాయని, మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని మంచిర్యాల 24వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ డిప్యూటి ఫ్లోర్ లీడర్ వేములపల్లి సంజీవ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీ లో గల పోచమ్మ గుడి ఆవరణలో డాక్టర్ కేర్ హోమియోపతి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ కేర్ హోమియోపతి వైద్యుడు మల్లేష్, మంచిర్యాల ఆసుపత్రి మేనేజర్ రజిత, డాక్టర్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 308 మంది యువత, మహిళలు అన్నివయస్సుల వారికి పరీక్షలు చేసి మందులు అందించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సంజీవ్ మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. హోమియోపతి వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స ఉంటుందన్నారు. ఐబీ లోని ఆసుపత్రి ను సంద్శించాలన్నారు. ప్రస్తుత కరోనా వ్యాప్తి కి ఈ మందులు ఎంతగానో ఉపకరిస్తాయని చెప్పారు. వార్డులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన హోమియోపతి యాజమాన్యాన్ని వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభిందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోడ ధర్మేందర్, వార్డు ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## మాటేగాంలో ప్రజాపాలన దరఖాస్తులకు అపూర్వస్పందన

**భైంసా,డిసెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలనలోని 6 గ్యారంటీల దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా భైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో గ్రామ ప్రజలు భారీ ఎత్తున దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో గోపాల్ కిషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల సమర్పణలో ఎటువంటి తప్పులు జరగకుండా గ్రామ ప్రజలకు సహాయపడాలని అధికారులను సూచించారు.అంతేకాకుండా మాటేగాం గ్రామానికి చెందిన యువకులు ఆకాష్ పటేల్,విలాస్ పటేల్ అధికారులకు సహాయకంగా గ్రామస్తుల దరఖాస్తులలో సేవలందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి,ఇతర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చాట్ల గాయత్రి, గంగా ప్రసాద్,గ్రామ ఐకెపి వివోఏ హన్మండ్లు,ఫీల్డ్ అసిస్టెంట్ విజిగిరి విట్టల్, ప్రజా పాలన సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.